క్లుప్తంగా

గుడివాడలో ఘనంగా వెంకన్న కల్యాణం



వేంకటేశ్వరస్వామికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం: గుడివాడ గ్రామంలో నిర్మాణం చేసిన వేంకటేశ్వరస్వామి ఆలయ 6 వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో నిర్మాణం చేసిన ఈ ఆలయంలో ప్రతి ఏడాది వార్షికోత్సవం పురస్కరించుకుని వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరిపారు. కార్యక్రమంలో శ్రీపతి రాజు, అచ్చుతరామరాజు, శ్రీరామ్మూర్తిరాజు, ప్రసాదరాజు, బాపిరాజు, రామలింగరాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బోధనా సామగ్రికి రూ.10వేల విరాళం



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న రత్నం

నక్కపల్లి : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల బోధనా సామగ్రి కొనుగోలుకు స్టీల్ ప్లాంట్ డాక్టర్ తాడి ప్రకాశ్‌రత్నం రూ.10వేలు విరాళం ప్రకటించారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. విరాళం నగదును హెచ్ఎం రాణిలలితకు అందజేశారు. ఈ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అనారోగ్యంతో వలంటీరు మృతి



అడ్డాల రమణమ్మ (ఫైల్)

పాయకరావుపేట : కుమారపురంలో పనిచేస్తున్న ఒకటో వార్డు వలంటీరు అడ్డాల రమణమ్మ (30) అనారోగ్యం కారణంగా మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు రమణమ్మకు భర్త, కుమారుడు వున్నారు. వలంటీర్ రమణమ్మ మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. పలువురు సంతాపం తెలిపారు.

రీ-సర్వేతో భూరికార్డుల తేడాలకు చెక్



మునగపాక కమతాల్లో రీ-సర్వే లోపాలు సరిచేస్తున్న అధికారులు

మునగపాక : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే రైతులకు మేలు చేస్తుందని రీ-సర్వే డీటీ పడాల్ పేర్కొన్నారు. మునగపాకలోని రైతుల కమతాల్లో రీ-సర్వే ద్వారా తేడాలున్న భూముల విస్తీర్ణాలకు సంబంధించి సవరణలు చేపడుతున్నారు. మంగళవారం పలు చోట్ల తేడాలను సవరించారు. అలాగే ఇటీవల రైతులకు అందజేసిన పట్టాదారు పుస్తకాల్లో నమోదైన వివరాలు తేడాలున్నట్టు గుర్తించామని వాటిని రైతుల సమక్షంలో సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీఆర్వో హిమబిందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మునగపాక : మునగపాక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22న జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ హాలులో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లు కీలకం



వలంటీర్లను సత్కరిస్తున్న సమన్వయకర్త కంబాల జోగులు



చినబొడ్డేపల్లిలో ప్రశంసాపత్రాలతో వలంటీర్లు



గ్రామ వలంటీర్లను అభినందిస్తున్న నాయకులు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే కంబాల జోగులు
- వలంటీర్లకు సత్కారం

ఎస్.రాయవరం : జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వలంటీర్లు వారధులుగా నిలిచారని పాయకరావుపేట సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలో రెండో రోజు మరికొన్ని గ్రామాల వలంటీర్లకు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకంలోనూ అవినీతికి తావివ్వకుండా ప్రజలకి అందించారన్నారు. అవినీతి రహిత పాలన అందించినందుకు వచ్చే ఎన్నికల్లో ధైర్యంగా ఓటు అడిగే హక్కు మన పార్టీకే ఉందన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సంక్షేమ పథకాలు ఇస్తూ, గ్రామాల్లో సౌకర్యాలు కల్పించాలని సచివాలయాలు, రైతు భరోసా, వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణం చేసి అభివృద్ధి చూపారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. అనంతర సేవా వజ్ర, సేవా రత్న , సేవా మిత్రలుగా ఎంపికైన వలంటీర్లను దుస్సాలువాతో సత్కరించి మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణమూర్తి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్ సీపి నాయకులు శ్రీపతి రాజు, అద్దేపల్లి నూకునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దేపల్లి బొజ్జన్న, ఎంపీటీసీ నాగంబోయిన శ్రీనివాసరావు, అద్దేపల్లి నూకునాయుడు, సమ్మింగ్ ప్రసాద్, దాట్ల రామరాజు, వియ్యపు వరహాలు, వెలగా శ్రీను, కోరెడ్డి సుబ్బారావు, మధురాజు, వెందుర్ల బంగారి, సర్పంచ్‌లు ధూళి శ్రీనుబాబు, పాలపర్తి పాపారావు, మల్లే లోవరాజు, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, మాజీ జెడ్పీటీసీ కొింకోట నీలేంద్రరావు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం వలంటీర్లు

కోటవురట్ల: వలంటీర్లు సేవా గుణంతో ఉత్తమ సేవలు అందిస్తున్నారని సర్పంచ్ పైల శివరామ్ అన్నారు. చినబొడ్డేపల్లిలో ఉత్తమ సేవలందించిన వలంటీర్లను బుధవారం సత్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను వలంటీర్లు చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం కాగా వలంటీర్లు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎ.ఎస్.పేట సర్పంచ్ వీరే శమ్మ, మాజీ సర్పంచ్ అల్లూరి సూర్యనారాయణ రాజు, మాజీ ఎంపీటీసీ పైల సత్యనారాయణ, కార్యదర్శి బి.ఎల్.ఎస్.రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా...

పాయకరావుపేట : గ్రామాల్లో గ్రామ వలంటీర్ల సేవలు అభినందనీయమని, వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధులని జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా అన్నారు. మండల పరిషత్ ఆవరణలో గల స్త్రీశక్తి భవన్‌లో వలంటీర్లకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వీరిరువురూ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ వలంటీర్లు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. విధి నిర్వహణలో వీరి పనితీరును బట్టి సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయించడంలో వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి వలంటీరు సేవా దృక్పథంతో పని చేస్తున్నందువల్లనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి, గ్రామ వలంటీర్లను నియమించడం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారకముందే సామాజిక పింఛన్లను ప్రతి ఇంటికి తిరిగి పంపిణీ చేయడం ఎంతో గర్వకారణమన్నారు. గ్రామాల్లో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గ్రామ వలంటీర్ల ద్వారా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో వలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. యథా ప్రకారం సంక్షేమ పథకాలు, నవరత్నాలు కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. అనంతరం పాయకరావుపేట, పీఎల్ పురం గ్రామాలకు చెందిన వలంటీర్లను అభినందించారు.

కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, ఎంపీడీవో కె.స్వప్న, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పంచాయతీ వార్డు సభ్యులు పిరాధి రాజు, ఆర్.సన్యాసిరావు, జగతా శ్రీను, తుమ్మలపల్లి సతీష్, పెంకే గోవిందు, కార్యదర్శులు జె.చంద్రశేఖర్, బి.ఎ.బి.ఎల్ మూర్తి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాయకరావుపేట : ఈ నెల 23 శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 132/ 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం, పాయకరావుపేటలో మరమ్మతుల కారణంగా 33 /11 కేవీ శ్రీరాంపురం సబ్ స్టేషన్, 33/11 కేవీ పాల్మన్‌పేట సబ్‌స్టేషన్ పరిధిలో గల శ్రీరాంపురం, ఎస్.నర్సాపురం, పెదరాంభద్రపురం, కేశవరం, రాజవరం, వెంకటనగరం, కుమారపురం, ఈదటం, పాల్మన్‌పేట, రాజయ్యపేట గ్రామాలకు, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె.రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

నేత్రరోగులకు కళ్లద్దాలు పంపిణీ



వాడ్రాపల్లిలో నేత్ర రోగులకు కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కంటి ఆపరేషన్లు చేసుకున్న వారికి అవసరమయ్యే కళ్లజోళ్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అన్ని రకాల వ్యాధులున్న వారికి ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారన్నారు. ప్రధానంగా కంటి పరీక్షలు చేసుకొని ఆపరేషన్లు జరుపుకొన్న వారికి కళ్లజోళ్లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లు.. సేవా సైనికులు



వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు,ప్రజాప్రతినిధులు

యలమంచిలి రూరల్ : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనను, సంక్షేమ పథకాలను ఒక్క రూపాయి అవినీతి, వివక్ష లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్న సేవా సైనికులు, సంక్షేమ వారధులు వలంటీర్లని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. యలమంచిలి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధుల్లా పనిచేస్తున్న వలంటీర్లను చూస్తే ప్రతిపక్షాలు భయపడుతున్నాయన్నారు. అందుకే స్వచ్ఛందంగా పనిచేస్తున్న వలంటీర్లపైన కూడా ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు ఏ హామీలు నెరవేర్చారో, జన్మభూమి కమిటీలు ప్రజల దగ్గర్నుంచి కమీషన్లు ఎలా వసూలు చేశారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వలంటీర్ల గౌరవ వేతనం పెంచుతామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలను, ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరుస్తున్న ప్రతి గ్రామ, వార్డు వలంటీర్‌కు సెల్యూట్ చేస్తున్నానని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు.

1556 మందికి రూ.2.35 కోట్లు నజరానా

నియోజకవర్గంలో వరుసగా 4వ విడత కింద 1556 మంది వలంటీర్లు పురస్కారాలకు ఎంపిక కాగా వారికి మొత్తం 2,38,65,000 రూపాయలు నగదును నజరానాగా పంపిణీ చేశారు. ఐదుగురికి సేవా వజ్ర, 25 మందికి సేవారత్న, 1526 మందికి సేవా మిత్ర పురస్కారాలకు ఎంపిక చేశారు. సేవా వజ్ర పురస్కారానికి ఎంపికై న వలంటీర్లకు రూ.45వేలు, సేవా రత్న పురస్కారానికి రూ.30వేలు, సేవామిత్ర పురస్కారానికి రూ.15 వేలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరావు, సచివాలయ కన్వీనర్ కర్రి శివ, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, ఎంపీడీవో అప్పలనాయుడు, దేవీ ప్రసాద్, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, పిన్నమరాజు కిషోర్ రాజు, గొట్టిముక్కల వెంకట రమణమూర్తిరాజు(శ్రీనుబాబు) పాల్గొన్నారు.

డ్రోన్‌పై ముగిసిన శిక్షణ



విద్యార్థులతో ఉపాధ్యాయులు, శిక్షకులు

రాంబిల్లి : రాంబిల్లి ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు డ్రోన్స్‌పై నిర్వహించిన శిక్షణ బుధవారం ముగిసింది. టెకీ బోట్ సొల్యూషన్స్ ప్రతినిధులు 30 మంది విద్యార్థులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. డ్రోన్ తయారీ, వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వేణుగోపాల్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వర్మ పలువురు ఉపాధ్యాయులు, టెకీ బోట్ సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆరోపణలు హాస్యాస్పదం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

అచ్యుతాపురం: అచ్యుతాపురం మండలంలో సెజ్‌లో అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొంటూ అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందని జెడ్పీటీసీ లాలం రాంబాబు అన్నారు. అచ్యుతాపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్షం సమావేశంలో పాల్గొన్నామని చెప్పుకున్న నేతలెవ్వరూ వైఎస్సార్‌సీపీలో లేరని ఆయన వ్యాఖ్యానించారు. సెజ్‌లో ఎటువంటి అవినీతి జరగడం లేదని మండల పార్టీ నాయకులు కోన బుజ్జి అన్నారు. ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు అన్నారు. ఈ సమావేశంలో కోఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్, జిల్లా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, వడిసెల శ్రీనివాసరావు, విమలనాయుడు, లాలం శ్రీను, రాజాన నాయుడుబాబు, లక్ష్మి పాల్గొన్నారు.


పాఠశాలల్లో సరస్వతీదేవి, వినాయకుడు విగ్రహాల ఆవిష్కరణ



గోకివాడలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

రాంబిల్లి : గోకివాడ, మూలకొత్తూరు, మూలజంప పాఠశాలల్లో సరస్వతీదేవి, వినాయకుని విగ్రహాలను వైఎస్సార్‌సీపీ నేత ఎస్.వి. సూర్యనారాయణ ఆవిష్కరించారు. గోకివాడ ఎంపీటీసీ సభ్యుడు అల్లవరపు నాగేశ్వరరావు(బాబ్జి) ఈ విగ్రహాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ విగ్రహాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అల్లవరపు బాబ్జి, దిమిలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సిరసపల్లి రామారావు, మూలజంప సర్పంచ్ అచ్చియ్యనాయుడు, గోకివాడ ఉప సర్పంచ్ నారాయణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందరావు, రాఘవరావు పాల్గొన్నారు.

30 మద్యం సీసాలు పట్టివేత



పట్టుకున్న మద్యం సీసాలతో ఎస్ఐ రమణయ్య

కోటవురట్ల : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తి నుంచి పోలీసులు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రమణయ్య తెలిపిన వివరాలివి. కైలాసపట్నం జంక్షన్‌లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రాట్నాలపాలేనికి చెందిన బత్తుల అప్పారావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలను తరలిస్తూ పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి 30 మద్యం సీసాలు, దిచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయునికి సత్కారం



సూర్యనారాయణ మాస్టారును సన్మానిస్తున్న మూలజంప గ్రామస్తులు

రాంబిల్లి : ఇటీవల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన ఎస్.వి. సూర్యనారాయణ మాస్టారును బుధవారం గురువారం మూలజంప గ్రామస్తులు సన్మానించారు. ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ సంఘం నేతగా విశేష సేవలందించారంటూ సూర్యనారాయణను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లవరపు బాబ్జి, మూలజంప సర్పంచ్ వేగి అచ్చియ్యనాయుడు, దిమిలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సిరసపల్లి రామారావు, ద్వారాపురెడ్డి గోవిందరావు, నందవరపు రాఘవ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం భరోసా

- మున్సిపల్ కమిషనర్ కొండలరావు
- పెదపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



పెదపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య బృందంతో మున్సిపల్ కమిషనర్ కొండలరావు



రక్త పరీక్షలు చేయించుకుంటున్న మహిళ



వృద్ధులకు మందుల కిట్ అందజేస్తున్న వైద్య సిబ్బంది

యలమంచిలి : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు వృద్ధులకు వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ వద్ద రక్తపరీక్షలు, కంటి పరీక్షలు, గైనిక్ సమస్యలు, చెవి, ముక్కు, శరీరం, జనరల్ వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వైద్యులు వివిధ వ్యాధులకు సంబంధించిన వచ్చిన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కొండలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజల వద్దకే ఉచిత వైద్య సేవలు అందేలా కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సమస్యలను శిబిరంలో డాక్టర్లకు చూపించుకోవాలని కోరారు. పట్టణ పరిధిలో పెదపల్లి గ్రామంలో అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ల ద్వారా ప్రజలకు చేరువగా వైద్య సేవలందిస్తుందని, ఇక్కడ క్లినిక్‌లో మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకంగా వైద్యులు పర్యవేక్షణలో చూస్తారని వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. సురక్ష శిబిరానికి వచ్చిన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల కిట్‌ను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు



విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

మునగపాక : మునగపాకలో శ్రీ కృష్ణుని దేవాలయ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో విగ్రహాలకు పూజలు చేశారు. భక్తి శ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలు జరిగాయి. విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

సీఎంను కలిసిన చెంగల



వైఎస్సార్‌సీపీ నాయకుడు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు బుధవారం పెందుర్తి శారదా పీఠంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. -నక్కపల్లి

గ్రామపంచాయితీ కార్యాలయం - మోసయ్యపేట

వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 04/2024   తేది.21.02.2024

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామపంచాయితీ స్వాదీనంలో గల 1) రోజు వారి సంత 2024-25 ఆర్థిక సంవత్సరమునకు **01-04-2024** నుండి **31-03-2025** వరకు ఆశీలు వసూలు చేసుకునే హక్కు నిమిత్తం తేదీ **29-02-2024** మధ్యాహ్నం గం॥ **2-00** లకు మోసయ్యపేట గ్రామపంచాయితీ కార్యాలయం నందు బహిరంగ వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ఈ దిగువ షెడ్యూల్లో తెలిపిన విధంగా ధరావతు పంచాయతీ కార్యదర్శి మోసయ్యపేట పేరుతో చెల్లుబాటు అయ్యేవిధంగా డిడి (లేదా) అమౌంట్ రూపంలో చెల్లించి పాట కాలమందు అందజేయవలెను. మరియు మండల తహసీల్దార్ వద్ద నుండి రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే) నకు పొందిన ప్రస్తుత సంవత్సరపు సాల్వెన్సీ ధ్రువపత్రము దాఖలు చేయవలెను. మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పాట వివరములు	కాలము 2024-25	డిపాజిట్ మొత్తం (DD / AMOUNT)	సాల్వెన్సీ ధ్రువపత్రము	రిమార్కులు
1.	రోజు వారి సంత	2024-25	రూ. 1,00,000/-	రూ.5,00,000/-	

ముఖ్య గమనిక :

1. ఆశీలు వసూలు చేసుకునే హక్కు పొందే గుత్తేదారి వేలంపాట సొమ్ముకు ప్రభుత్వము వారు నిర్ణయించిన ప్రకారం అగ్రిమెంట్ స్టాంపులు ఖరీదు చేసే షరతులు లోబడి అగ్రిమెంటు ఇవ్వవలెను.
2. వేలం నోటిఫికేషన్‌లోని షరతులు, హద్దులు, రేట్లు ప్రకారం గుత్తేదారు నడుచుకొనవలెను.
3. వేలంపాటను ఆమోదించుటకు గాని తిరస్కరించుటకు గాని గ్రామ పంచాయితీకి అధికారం కలదు.
4. మోసయ్యపేట గ్రామపంచాయితీ ఏరియాలో జరుపు వ్యాపారములు మాత్రమే ఆశీలు వసూలు చేసుకొనవలసియుండును.
5. వాతావరణ, ఇతర పరిస్థితుల వలన సంభవించు లాభనష్టములకు గ్రామపంచాయితీకి ఎటువంటి బాధ్యత లేదు.

శ్రీమతి కె.అమ్మాజి,
గ్రామపంచాయితీ కార్యదర్శి, మోసయ్యపేట

గ్రామపంచాయితీ కార్యాలయం - అచ్యుతాపురం

వేలం ప్రకటన

ఆర్.సి.నెం.04/2024   తేది.21.02.2024

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం అచ్యుతాపురం గ్రామపంచాయితీ స్వాదీనంలో గల 1) వారపు సంత, 2) రోడ్డు మార్జిన్ వ్యాపారం మరియు 3) కొబ్బరి చెట్ల సాయం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు **01-04-2024** నుండి **31-03-2025** వరకు ఆశీలు వసూలు చేసుకునే హక్కు నిమిత్తం తేదీ **29-02-2024** ఉదయం గం॥ **11-00**లకు అచ్యుతాపురం గ్రామపంచాయితీ కార్యాలయం నందు బహిరంగ వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ఈ దిగువ షెడ్యూల్లో తెలిపిన విధంగా ధరావతు పంచాయతీ కార్యదర్శి అచ్యుతాపురం పేరుతో చెల్లుబాటు అయ్యేవిధంగా డిడి (లేదా) అమౌంట్ రూపంలో చెల్లించి పాట కాలమందు అందజేయవలెను. మరియు మండల తహసీల్దార్ వద్ద నుండి రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే) నకు పొందిన ప్రస్తుత సంవత్సరపు సాల్వెన్సీ ధ్రువపత్రము దాఖలు చేయవలెను. మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పాట వివరములు	కాలము 2024-25	డిపాజిట్ మొత్తం (DD/AMOUNT)	సాల్వెన్సీ ధ్రువపత్రము	రిమార్కులు
1.	వారపు సంత	2024-25	రూ. 1,00,000/-	రూ.5,00,000/-	
2.	రోడ్డు మార్జిన్ వ్యాపారం	2024-25	రూ. 20,000/-	-	
3.	కొబ్బరి చెట్ల ఫలసాయం	2024-25	రూ. 3,000/-	-	

ముఖ్య గమనిక :

1. ఆశీలు వసూలు చేసుకునే హక్కు పొందే గుత్తేదారి వేలంపాట సొమ్ముకు ప్రభుత్వము వారు నిర్ణయించిన ప్రకారం అగ్రిమెంట్ స్టాంపులు ఖరీదు చేసే షరతులు లోబడి అగ్రిమెంటు ఇవ్వవలెను.
2. వేలం నోటిఫికేషన్‌లోని షరతులు, హద్దులు, రేట్లు ప్రకారం గుత్తేదారు నడుచుకొనవలెను.
3. వేలంపాటను ఆమోదించుటకు గాని తిరస్కరించుటకు గాని గ్రామ పంచాయితీకి అధికారం కలదు.
4. అచ్యుతాపురం గ్రామపంచాయితీ ఏరియాలో జరుపు వ్యాపారములు మాత్రమే ఆశీలు వసూలు చేసుకొనవలసియుండును.
5. వాతావరణ, ఇతర పరిస్థితుల వలన సంభవించు లాభనష్టములకు గ్రామపంచాయితీకి ఎటువంటి బాధ్యత లేదు.

శ్రీమతి కె.అమ్మాజి,
గ్రామపంచాయితీ కార్యదర్శి, అచ్యుతాపురం